


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

మంగళవారం 02 సెప్టెంబర్ 2025 పేజీలు 04


## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మంచిర్యాల పట్టణంలోని 5వ వార్డు సాయి కుంట కాలనీవాసులు తమ కాలనీలో కోతుల బెదద అధికంగా ఉందని, పరిష్కరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. నస్పూర్ మండలం తీగల్పహాడ్ గ్రామానికి చెందిన మండ రాయమల్లు, మండ శ్రీనివాస్ లు తాము నివసిస్తున్న ఇంటికి సంబంధించి అసెస్మెంట్ రికార్డులు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం అంకుసాపూర్ గ్రామానికి చెందిన కామెర లక్ష్మి తాను గతంలో సదరం సర్టిఫికెట్ కొరకు దరఖాస్తు చేసుకోగా 50 శాతంతో ధ్రువపత్రం మంజూరు చేసినందున దివ్యాంగ పింఛన్ రాలేదని, పింఛన్ రిజెక్ట్ అయిన వివరాలను తొలగించి భర్త మరణించినందున తనకు వితంతు పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. మందమర్రి మండలం పొన్నారం గ్రామానికి చెందిన పుప్పాల సంతోష్ గతంలో తన నాయనమ్మ పట్టాదారుల నుండి సాదా బైనామా ద్వారా భూమి కొనుగోలు చేసిందని, ఇట్టి భూమికి సంబంధించి తమకు పట్టా పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి మండలం అంకుశం గ్రామానికి చెందిన పిట్టల సునంద తాను వ్యవసాయ కూలీగా పనిచేసుకుంటూ జీవిస్తున్నానని, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జాబితాలో తన పేరు ఉందని, కానీ తాను ఏ విధమైన లబ్ది పొందలేదని, తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం గ్రౌండ్ బస్తీకి చెందిన



కుక్కల అనసూయ తాను తన తల్లితో కలిసి ఉంటున్నానని, ప్రభుత్వ పథకాలలో కంప్యూటర్, కుట్టు మిషన్ ఇతర రంగాలలో శిక్షణ పొందానని, తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. చెన్నూర్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన రామగిరి కిష్టయ్య ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తన పేరు వచ్చిందని, కానీ ఇల్లు మంజూరు కాలేదని, అనాథ అయిన తనకు ఇల్లు మంజూరు చేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం శ్రీపతి నగర్ కు చెందిన సముద్రాల సుజాత దివ్యాంగురాలిని అయిన తనకు దివ్యాంగ పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జైపూర్ మండలం ఇందారం గ్రామానికి చెందిన దగ్గుల వేణు తమ భూమిని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కు బొగ్గు రవాణా చేసేందుకు రైల్వే ట్రాక్ నిర్మాణం కొరకు తీసుకోవడం జరిగిందని, ఈ సందర్భంలో ఉపాధి కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, జీవన ఆధారమైన భూమిని కోల్పోయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. దళిత సంఘాల ప్రతినిధులు బొజ్జ శరత్, నక్క శ్రీనివాస్, తీగల శ్రీనివాస్ లు జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టి, ఆత్మ గౌరవాన్ని కాపాడడం కొరకు ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను

## త్వరగా పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఆసిఫాబాద్ మండలం బూర్గుడ గ్రామంలోని ఎస్. సి. కాలనీకి చెందిన చిలారి శిల్ప రాణి తనకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ పట్టణం పైకాజీ నగర్ కు చెందిన నైతం మోహన్ తన కూతురు రాజేంద్రప్రసాద్ బి. ఈడి. కళాశాలలో చదివినందున ధ్రువపత్రాలు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండల కేంద్రానికి చెందిన పెరుమాండ్ల వెంకటేష్ జనకాపూర్ శివారులో తనకు గల భూమికి పట్టా పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. ఆసిఫాబాద్ మండలం గోవిందపూర్ గ్రామానికి చెందిన విలాస్ తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం జనకాపూర్ కు చెందిన సమీనా బేగం తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తిర్యాణి మండలం తలండి గ్రామానికి చెందిన పెట్టం రాజలింగు తమ తండ్రి పేరిట గల భూమికి పట్టా పాసు పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కౌటాల మండలం



కన్నెపల్లి గ్రామానికి చెందిన మొర్లే పాండు మేర తన తండ్రి పేరు గల భూమిని ఆయన మరణించినందున తమ పేరిట విరాసత్ పట్టా మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలని, దరఖాస్తులు పెండింగ్ లో లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అర్జీదారులు పాల్గొన్నారు.

## రైతులు సంతోషంగా ఉండాలనే ఉద్దేశ్యంతో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు

బెల్లంపల్లి, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్:

తెలంగాణ రాష్ట్ర బీ ఆర్ ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, మాజీ ప్రభుత్వ విప్,మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్ పిలుపు మేరకు అన్నారం సరస్వతీ బ్యారేజ్ వద్ద బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికెల శ్రావణ్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్ర పటానికి కాళేశ్వరం జలాలతో జలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్వి జిల్లా అధ్యక్షులు బడికెల శ్రావణ్ మాట్లాడుతూ ఆనాడు తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్నటువంటి సమస్యలు నా తెలంగాణ రాష్ట్రంలో ఉండొద్దు అని గొప్ప ఆలోచన చేసిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఏర్పాటు కాగానే రైతులు సంతోషంగా ఉండాలి పంటలు సంవృద్ధిగా పండాలి అని తెలంగాణ ప్రాంతంలో ఉన్న ప్రజలకు తాగునీరు అందించాలి అనే ఉద్దేశ్యంతో నిర్మించ తలపెట్టిన ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టు అని అన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా యావత్ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సుమారు 1 లక్ష ఎకరాలకు పైగా సాగునీరు అందించి రైతుల కష్టాలు దూరం చేసిన రైతుబంధువుడు కేసీఆర్ అని అలాగే నల్గొండ ఫ్లోరైడ్




బాధితులకు తాగు నీరు అందించి ఫ్లోరైడ్ సమస్యను దూరం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేయడం జరిగింది. అలాంటి గొప్ప కాళేశ్వరం ప్రాజెక్టు మీద అవాకులు చెవాకులు అబద్ధ ప్రచారాలు చేస్తూ తెలంగాణా ప్రజలకు మాయ మాటలు చెప్తూ కేసీఆర్ ని, బిఆర్ఎస్ పార్టీని బదునం చేయాలని కుట్రలు చేయడం సిగ్గుచేటు అని అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అబద్ధపు మాటలు అసత్య ప్రచారాలు మానుకొని తెలంగాణ ప్రజలకు నీరు అందించాలి అని బిఆర్ఎస్వి పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు పట్టణ బిఆర్ఎస్వి అధ్యక్షులు ఎండి నాయబ్, సీనియర్ నాయకులు అసంపెల్లి సంపత్, ప్రశాంత్ రెడ్డి స్థానిక మాజీ సర్పంచ్ రాయమల్లు, బిఆర్ఎస్వి నాయకులు రాజుకుమార్, బాపు నాయక్, రమేష్, అజయ్, ప్రసాద్, మల్లేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను

## త్వరితగతిన పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, ప్రజల ఫిర్యాదులను స్వయంగా స్వీకరించారు.ప్రతి ప్రజావాణి దరఖాస్తును పరిశీలించి తక్షణమే పరిష్కరించాలన్నారు., మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించాలి అని కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి అనంతరం కలెక్టర్ సమీక్షిస్తూ, అధికారులు వరద సమయంలో తీసుకున్న తగు చర్యలను ప్రశంసిస్తూ, ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు



చేయాలని సూచించారు. అదనంగా, వరద నష్ట నివేదికలు సిద్ధం చేయడం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజనకు సంబంధించిన లబ్దిదారుల ఎంపిక సర్వేను త్వరితగతిన పూర్తి చేయడం, వనమహోత్సవంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయడం, ప్రభుత్వ బడులను ఎప్పటికప్పుడు పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లంబాడిలకు ఎస్టి సర్టిఫికెట్ ఇవ్వరాదు.

### - ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడా శంకర్.

బేల, సెప్టెంబర్ 1: సూర్య మేజర్ న్యూస్ :

లంబాడిలకు ఎస్టి క్యాస్ట్ సర్టిఫికెట్ ఇవ్వకూడదని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆడే శంకర్ డిమాండ్ చేశారు. సోమవారం బేల మండల కేంద్రంలోనీ కొమరం బీమ్ చౌక్ వద్ద మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్రంలో ఉన్న లంబాడాలు ఎస్టీలు కాదని యావత్తు తెలంగాణ రాష్ట్రంలోనే లంబాడిలు వలస వచ్చి నివసిస్తున్నారని అన్నారు. తెలంగాణాలో లంబాడి తెగకు చెందిన వారు ఫెక్ డాకుమెంట్ జతపార్చి ఎస్టి క్యాస్ట్ సర్టిఫికెట్ పొంది మా రిజర్వేషన్ ను దోచుకుంటున్నారని అన్నారు.దీనివల్ల ఆదివాసులకు అన్యాయం జరుగుతుంది పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు కొడప భీం రావు , సిడం నందు కుమార్ , పెందుర్ రాందాస్ , కొడప రవి, గణేష్, ఆడా సంతోష్ ,కోరేంగా నాగోరావ్,తదితరులు ఉన్నారు.

## ఖానాపూర్ లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**
అసెంబ్లీలో రిజర్వేషన్ల కాప్ ఎత్తివేస్తూ స్థానిక సంస్థలలో బిసి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు బిల్లు ఆమోదించిన నేపథ్యంలో ఖానాపూర్ తెలంగాణ తల్లి చౌక్ వద్ద కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఎఐసిసి అధ్యక్షులు మల్లికార్జున



ఖర్గే, లోక్ సభ ప్రధాన ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీకి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ కి, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి, మంత్రివర్గానికి, ఖానాపూర్ శాసనసభ్యులు శ్రీ వెడ్మా బొజ్జు పటేల్ ల చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేస్తూ, బీసీ సమాజం తరఫున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయనంద్, ప్రధాన కార్యదర్శి షబ్బీర్ పాష, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు అబ్దుల్ మజిద్, ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, అంకం రాజేందర్, పిఏసిఎస్ చైర్మన్ ఆమంద శ్రీనివాస్, వెంక గౌడ్,మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీమ్ ఖాన్, షౌకత్ పాషా, నాయకులు జంగిలి శంకర్, నాయకులు అమనుల్లా ఖాన్ జహీర్ అహ్మద్,మాడిగేల గంగధర్, జన్నారపు శంకర్, అశోక్, మదిరే సత్యనారాయణ, శేషాద్రి, సజ్జు,బి రాజేందర్, నాయిమ్, ముషీర్, లాండేరి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సిరికొండలో బీసీ 42 శాతం రిజర్వేషన్ల సంబరాలు

**సిరికొండ, సెప్టెంబర్ 1 సూర్య మేజర్ న్యూస్ :**
సిరికొండ మండల కేంద్రంలో ఆడే గజేందర్ ఆధ్వర్యంలో బీసీ 42 శాతం రిజర్వేషన్ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి బీసీలకు విద్య, ఉద్యోగాలు, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడాన్ని



పురస్కరించుకొని క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఇచ్చోడ పాక్స్ డైరెక్టర్ గొర్ల రాజన్న, సిరికొండకు చెందిన ఎండీ జైనూల్, హైదర్, ముక్రం, చంటి లాస్మన్న, అన్వార్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా ప్రమాదంలో గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న బత్తుల అశోక్‌ను ఆడే గజేందర్ పరామర్శించారు. అనంతరం మండల



కేంద్రంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను దర్శించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఇమామ్, మాజీ జడ్పీటీసీ చంద్రకళ రఘురామ్, ఏఎంసీ డైరెక్టర్లు జగన్, ప్రకాశ్, ఆనంద్‌రావు, మాధవ్ పటేల్, కంచం లక్ష్మన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెల్ల సతీష్, ఇమామ్, బొడ్డు నవీన్, బొడ్డు దత్తు, మైనారిటీ చైర్మన్ ఎండీ రంజాన్, రషీద్, సదానందం, గురుమూర్తి, ప్రకాశ్ పటేల్, గుణవంత్, బదు పటేల్, పండు పటేల్, రమేష్, ఆఫీస్, ఎల్లయ్య, మంగ గంగులు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలోగానే నిమజ్జనం పూర్తి చేయాలి

- ఎక్కువ సేపు కాలయాపన చేస్తే కేసులు తప్పవు.
- మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి పట్టణంలో ఈనెల 5వ తేదీన గణేష్ మంటపాల నిర్వాహకులు రాత్రి 10 గంటల్లోగా గణేష్ నిమజ్జనం చేయాలని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ గణేష్ మంటపాల నిర్వాహకులకు సూసించారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని పోచమ్మ చెరువు వద్ద చేపట్టనున్న గణేష్ నిమజ్జన ఏర్పాట్లను మంచిర్యాల డీసీపీ ఎగ్గడి. భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, బెల్లంపల్లి ఏసీపీ ఏ. రవికుమార్, బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ



సందర్భంగా డీసీపీ మాట్లాడారు. నిమజ్జనోత్సవంలో మంటపాల నిర్వాహకులు కాలయాపన చేస్తూ ఇష్టం వచ్చిన సమయాల్లో నిమజ్జనం చేస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవడమే గాకుండా వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. భారీకేడ్లు, విద్యుత్ దీపాలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని, గజ ఈతగాళ్ళను చెరువు వద్ద అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్, తహసీల్దార్ ఎల్. కృష్ణ, రూరల్ ఇన్స్పెక్టర్ హనూక్, ఎస్సైలు రామకృష్ణ, చిలుముల కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్దరించాలి

**ఆదిలాబాద్:, సెప్టెంబర్ 1 సూర్య మేజర్ న్యూస్ :**
తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ధర్నా నిర్వహించబడింది. ప్రస్తుత కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్) ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఒపీఎస్) ను పునరుద్ధరించాలన్న డిమాండ్‌తో ఈ ఆందోళన చేపట్టబడింది.జేఏసీ నాయకులు మాట్లాడుతూ, సీపీఎస్ ఉద్యోగుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని, జీవన భద్రతకు హాని కలిగిస్తోందని పేర్కొన్నారు.




వృద్ధాప్యంలో కనీస భరోసా కలిగించే పాత పెన్షన్ విధానమే శాశ్వత పరిష్కారం అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ ఆధ్వర్యంలోని అనేక సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ ఆదిలాబాద్ జిల్లా చైర్మన్ సంద అశోక్, సెక్రెటరీ జనరల్ శివకుమార్ ,కో చైర్మన్ కే. కిష్టన్న అధ్యక్షులు టీఎన్జీవో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.నవీన్ కుమార్ , మూగ శ్రీనివాస్ అధ్యక్షులు సోగల సుదర్శన్, మోతే శ్రీనివాస్ అధ్యక్షులు డీటీఫ్, పన్నాల సంజీవరెడ్డి తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు,ప్రవీణ్ కుమార్ ,కో కన్వీనర్ చట్ల ప్రవీణ్ కుమార్, పెన్షనర్స్ , జలంధర్ రెడ్డి , కార్యదర్శి , టీఎన్జీవో రాష్ట్ర బాధ్యులు తిరుమలు రెడ్డి, రాష్ట్ర బాధ్యులు బెజ్జంకి రవీంద్ర , పుప్పాల నరేందర్, రిటైర్డ్ సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మారెడ్డి , డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సర్దార్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నర్సింలు , హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అధ్యక్షులు నర్సింలు, వ్యవసాయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ కమిటీల ఏర్పాటు

**సిరికొండ, సెప్టెంబర్ 1 సూర్య మేజర్ న్యూస్ :**
బోత్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆదేశాల మేరకు సోమవారం రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ అధ్యక్షులు కుర్మా సదానందం ఆధ్వర్యంలో సిరికొండ మండలంలోని



పలు గ్రామాల్లో పర్యటించారు. పోచంపల్లి గ్రామపంచాయతి, కే.లక్ష్మంపూర్, ముత్యంపేట్, కన్నాపూర్ గ్రామపంచాయతి, కన్నాపూర్ గూడ, కన్నాపూర్ తండా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసి, ప్రజల అభిప్రాయాలను ప్రతిబింబించేలా, అన్ని కులాల యువతను ఈ కమిటీల్లో చేర్చాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామ పెద్దలు, పటేలు, దేవరులు, మహాజన్ల సమక్షంలో చర్చించి గ్రామ కమిటీల ఏర్పాటు ప్రక్రియ చేపట్టారు. ప్రతి గ్రామంలో ప్రజలతో మమేకమై కమిటీలు ఏర్పాటుకు కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమ్ర చంద్రకళ రఘురాం, మాజీ సర్పంచ్ పాండు, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు నవీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎస్.కె. ఇమామ్, కొట్నాక్ జంగు, కడప రాజు, బోకే విలాస్, మడావి దుర్గా పాల్, మడావి మూతిలాల్, మడావి తెలంగారావు, మెస్రం కుమార్, జాట్ కర్తార్, గోడం సారా, కుమ్ర నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శంకంగా క్వార్టర్ల కేటాయింపు

**- ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు.**

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ఏరియాలో సింగరేణి ఉద్యోగులకు నివాస క్వార్టర్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుందని ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు అన్నారు. సోమవారం రోజున గోలేటి లోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఉద్యోగులకు నివాస క్వార్టర్ ల కౌన్సిలింగ్



నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జిఎం కె. రాజమల్లు ఇటీవలే బెల్లంపల్లి ఏరియా కు బదిలీ పై వచ్చిన, నూతనంగా విధుల్లో చేరిన పలువురు ఉద్యోగులకు కౌన్సెలింగ్ లో ఎంపిక చేసుకున్న నివాస క్వాటర్ల ను కేటాయించారు. ఈ కార్యక్రమంలోపర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి ఎం శ్రీనివాస్, సివిల్ (ఈ ఈ) రాజేంద్రప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ సాయివెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## సీపీ ఎస్ విధానాన్ని రద్దు చేయాలి...

- నల్ల బ్యాడ్జీలతో మున్సిపల్ సిబ్బంది నిరసన.

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 01, సూర్య మేజర్ న్యూస్ :**
ప్రభుత్వ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పరుస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున బెల్లంపల్లి పట్టణంలో మున్సిపల్ కార్యాలయం ఎదుట సిబ్బంది భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా



మున్సిపల్ మేనేజర్ ఎండీ మజార్ మాట్లాడారు. కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగులకు తీరని నష్టం ఏర్పడుతుందని, ప్రభుత్వం పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

